వరంగల్ వాయిస్
Evening Daily
సంపుటి : 05 | సంచిక : 060
పేజీలు : 08 | వెల: రూ.5/-
శుక్రవారం
ఫిబ్రవరి 13, 2026
www.epaper.warangalvoice.net | www.warangalvoice.net

## పరకాల చైర్మన్‌గా పావుశెట్టి సునీల్...!?



పరకాల పురపాలక సంఘం చైర్మన్ గా కాంగ్రెస్ పార్టీకి చెందిన ఏడవ వార్డు కౌన్సిలర్ పావుశెట్టి సునీల్ కుమార్ ఎన్నిక లాంచనమైంది. శుక్రవారం జరిగిన కౌన్సిలర్ల ఓట్ల లెక్కింపులో మూడోవ రౌండ్ వరకు 21 వార్డుల లెక్కింపు పూర్తి అయింది. నాలుగో రౌండ్ లో 21వ వార్డు లెక్కింపు జరగాల్సి ఉంది. ఫలితాలు వచ్చిన 21 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ 12 స్థానాల్లో విజయం సాధించింది. చైర్మన్ పదవి దక్కించుకోవడానికి కావలసిన సీట్లు రావడంతో కాంగ్రెస్ పార్టీ చైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకోనుంది. దీంతో ఆ పార్టీ నుంచి చైర్మన్ అభ్యర్థిగా రేసులో ఉన్న సునీల్ కుమార్ ఎంపిక లాంచనం కానుంది.
–వరంగల్ వాయిస్, పరకాల



# హస్తం జోరు

వివరాలు 2లో..





- ఉమ్మడి జిల్లాలో ఆధిపత్యం
- తొర్రూరు మినహా అంతటా విజయకేతనం
- జనగామ, కేసముద్రం, వర్ధన్నపేటలో హంగ్
- కీలకంగా మారిన స్వతంత్రులు
- మహబూబాబాద్ లో కాంగ్రెస్ కు మద్దతుగా నిలిచిన వామపక్షాలు
- సంబురాల్లో కాంగ్రెస్ శ్రేణులు

ఉమ్మడి వరంగల్ జిల్లాల్లో హస్తం పార్టీ హవా కొనసాగింది. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మున్సిపాలిటీలో మినహా అంతటా కాంగ్రెస్ జయకేతనం ఎగురవేసింది. జనగామ, మహబూబాబాద్, కేసముద్రం, వర్ధన్నపేటలో ఏ పార్టీకి మెజారిటీ లభించకపోవడంతో హంగ్ ఏర్పడింది. అయితే మహబూబాబాద్ లో కాంగ్రెస్ కు వామపక్షాలు అండగా నిలిచే అవకాశం ఉందన్న ప్రచారం సాగుతోంది. జనగామలో మొత్తం 30 వార్డులకు గాను కాంగ్రెస్ 12, బీఆర్ఎస్ 13, సీపీఎం 1, స్వతంత్రులు నాలుగు స్థానాల్లో విజయం సాధించారు. దీంతో ఇక్కడ స్వతంత్ర అభ్యర్థులే కీలకంగా మారారు. కేసముద్రంలో మొత్తం 16 వార్డులుండగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు చెరిసగం విజయం సాధించారు. వర్ధన్నపేటలో మొత్తం 12 వార్డులకు గాను కాంగ్రెస్ 5, బీఆర్ఎస్ 6, ఇండిపెండెంట్ ఒక స్థానంలో గెలుపొందారు. అయితే ఇక్కడ 12వ వార్డులో బీఆర్ఎస్ రెబల్ అభ్యర్థి విజయం సాధించగా అతడిని కాంగ్రెస్ నేతలు హైజాక్ చేశారంటూ మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ తోపాటు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు రోడ్డుపై బైఠాయించి పెద్దఎత్తున ఆందోళన నిర్వహించారు. జనగామ, మహబూబాబాద్ మున్సిపాలిటీల్లో స్వతంత్ర అభ్యర్థులను బీఆర్ఎస్ తన వెంట తీసుకుపోయేందుకు ప్రయత్నించగా అక్కడ కొద్దిపాటి ఘర్షణ వాతావరణం నెలకొంది. దీంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి ఇరు వర్గాలను శాంతింపజేశారు. 16న చైర్మన్ ఎన్నిక జరుగనున్న నేపథ్యంలో గెలిచిన అభ్యర్థులను ఇప్పటికే పార్టీ క్యాంపులకు తరలించారు. - వరంగల్ వాయిస్ ప్రతినిధి



8లో..

## కాంగ్రెస్ చరిత్రలో నిలిచిపోతుంది

- మున్సిపాలిటీలో 70శాతానికి పైగా స్థానాలు గెలుచుకున్నాం
- ప్రతిపక్షాలకు ఓటుతోనే బుద్ధి చెప్పారు
- ఎమ్మెల్యే కడియం శ్రీహరి

## శ్రీ కాశీవిశ్వేశ్వరాలయంలో చండి హవనం



8లో..




## విజయోత్సవాలకు అనుమతి లేదు

☐ వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్

మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించిన అభ్యర్థులు ఎలాంటి విజయోత్సవ ర్యాలీలు, ఊరేగింపులు నిర్వహించవద్దని వరంగల్ కమిషనరేట్ పోలీసులు ఆదేశించారు. ప్రస్తుతం కమిషనరేట్ పరిధిలో నిషేధాజ్ఞలు అమలులో ఉన్నందున శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. విజేతలు తమ సంబరాల కోసం మరో రోజును కేటాయించుకోవాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.
– వరంగల్ వాయిస్, క్రైం

# హస్తం జోరు

- ఉమ్మడి జిల్లాలో ఆధిపత్యం
- తొర్రూరు మినహా అంతటా విజయకేతనం
- జనగామ, కేసముద్రం, వర్ధన్నపేటలో హంగ్
- కీలకంగా మారిన స్వతంత్రులు
- మహబూబాబాద్‌లో కాంగ్రెస్‌కు మద్దతుగా నిలిచిన వామపక్షాలు
- సంబురాల్లో కాంగ్రెస్ శ్రేణులు



**వరంగల్ వాయిస్ ప్రతినిధులు బృందం :** అంతా అనుకున్నట్టుగానే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయకేతనం ఎగురవేసింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని భూపాలపల్లి, నర్సంపేట, పరకాల, ములుగు, స్టేషన్ ఘనపూర్, డోర్నకల్, మరిపెడ మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ విజయ దుందుభి మోగించింది. మహబూబాబాద్ మున్సిపాలిటీలో మొత్తం 36 వార్డులకుగాను కాంగ్రెస్ 12, బీఆర్ఎస్ 13, సీపీఐ 3, సీపీఎం 3, బీజేపీ 1, ఇండిపెండెంట్‌లు నలుగురు విజయం సాధించారు. దీంతో ఇక్కడ హంగ్ ఏర్పడింది. జనగామ మున్సిపాలిటీలో మొత్తం 30 వార్డులకుగాను కాంగ్రెస్ 12, బీఆర్ఎస్ 13, సీపీఎం 1, నలుగురు ఇండిపెండెంట్లు గెలుపొందారు. అదేవిధంగా భూపాలపల్లిలో మొత్తం 30 వార్డులకుగాను కాంగ్రెస్ 16, బీఆర్ఎస్ 10, బీజేపీ 2, ఇండిపెండెట్ ఇద్దరు అభ్యర్థులు విజయం సాధించారు. నర్సంపేటలో మొత్తం 30 వార్డులకు గాను కాంగ్రెస్ 20, బీఆర్ఎస్ 7, బీజేపీ, సీపీఎం, ఇండిపెండెట్లు ఒక్కో స్థానంలో విజయం సాధించారు. పరకాల మున్సిపాలిటీలో మొత్తం 22 వార్డులకుగాను కాంగ్రెస్ 13, బీఆర్ఎస్ 6, బీజేపీ 3 స్థానాల్లో విజయం సాధించింది. ములుగులో మున్సిపాలిటీలో మొత్తం 20 వార్డులకుగాను కాంగ్రెస్ 12, బీఆర్ఎస్ 5, బీజేపీ 1, ఇండిపెండెట్లు ఇద్దరు విజయం సాధించారు. స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీలో మొత్తం 18 వార్డులకు గాను కాంగ్రెస్ 13, బీఆర్ఎస్ 5 స్థానాల్లో గెలుపొందారు. తొర్రూరు మున్సిపాలిటీలో మొత్తం 16 వార్డులకుగాను కాంగ్రెస్ 7, బీఆర్ఎస్ 9 స్థానాల్లో విజయం సాధించింది. కేసముద్రం మున్సిపాలిటీలో మొత్తం 16 వార్డులకు గాను కాంగ్రెస్ 8, బీఆర్ఎస్ 8 స్థానాల్లో విజయం సాధించింది. డోర్నకల్ మున్సిపాలిటీలో మొత్తం 15 వార్డులకు గాను కాంగ్రెస్ 11, బీఆర్ఎస్ 4 స్థానాల్లో, మరిపెడ మున్సిపాలిటీలో మొత్తం 15వార్డులకు గాను కాంగ్రెస్ 8, బీఆర్ఎస్ 6, ఇండిపెండెట్లు ఒక స్థానంలో, వర్ధన్నపేట మున్సిపాలిటీలో మొత్తం 12 వార్డులకు గాను కాంగ్రెస్ 5, బీఆర్ఎస్ 6, స్వతంత్రులు ఒక్కరు విజయం సాధించారు. కాగా ములుగు కొత్త మున్సిపాలిటీ ఓట్ల లెక్కింపు ప్రక్రియను జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి టీఎస్.దివాకర దగ్గరుండి పరిశీలించారు. జనగాము మున్సిపాలిటీ ఓట్ల లెక్కింపును స్థానిక ఏకశిలా బీఈడీ కళాశాలలో నిర్వహించారు. కౌంటింగ్ ప్రక్రియను జనరల్ అబ్సర్వర్ నర్సింహా రెడ్డి, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్, రిజ్వాన్ బాషా షేక్, డీసీపీ రాజ మహేంద్ర నాయక్ పరిశీలించారు.

## వర్ధన్నపేటలో..

వర్ధన్నపేట మున్సిపాలిటీలో 12 వార్డులుండగా అధికార కాంగ్రెస్ పార్టీ ఐదు స్థానాల్లో, బీఆర్ఎస్ పార్టీ ఆరు స్థానాల్లో విజయం సాధించింది. ఇండిపెండెంట్ అభ్యర్థి ఒకరు గెలుపొందారు. వర్ధన్నపేట 1వ వార్డులో బెజ్జం పాపారావు (కాంగ్రెస్), 2వ వార్డు బానోత్ జ్యోతి (బీఆర్ఎస్), 3వ వార్డు గుజ్జ వీరన్న (బీఆర్ఎస్), 4వ వార్డు నునావత్ కమిలి (కాంగ్రెస్), 5వ వార్డు నేతావత్ షీబారాణి (ఇండి), 6వ వార్డు మాలోత్ దేవేందర్ (కాంగ్రెస్), 7వ వార్డు తిరుపతి సురేష్ (బీఆర్ఎస్), 8వ వార్డు పాలకుర్తి సారంగపాణి (కాంగ్రెస్), 9వ వార్డు చిలువేరి రమ (బీఆర్ఎస్), 10వ వార్డు తుమ్మల అరుణ (బీఆర్ఎస్), 11వ వార్డు సిలువేరు కుమారస్వామి (బీఆర్ఎస్), 12వ వార్డు తిరుపల్లి వాణి (కాంగ్రెస్) విజయం సాధించారు.

## తొర్రూరులో..

మున్సిపాలిటీ ఎన్నికలలో తొర్రూరు పట్టణ ఓటర్లు విలక్షణ తీర్పునిచ్చారు. అధికార పార్టీ ఎమ్మెల్యేకు చుక్కలు చూపించారు. 16 వార్డులకు జరిగిన ఎన్నికల్లో 9వార్డులను భారత రాష్ట్ర సమితి, ఏడు వార్డుల్లో అధికార పార్టీ కాంగ్రెస్ గెలిచింది. ఈ ఫలితాలతో చైర్మన్ పదవి బీఆర్ఎస్ ఖాతాలోకి వెళ్లింది. ఎన్నికల ప్రక్రియ మొత్తం హోరాహోరీగా సాగినా చివరకు బీఆర్ఎస్ పార్టీ స్పష్టమైన ఆధిక్యాన్ని నమోదు చేసింది. ముఖ్యంగా కీలక వార్డుల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు విజయం సాధించడం పార్టీకి బలం చేకూర్చింది. కాంగ్రెస్ పార్టీ కూడా గట్టి పోటీ ఇచ్చి 7 వార్డుల్లో గెలుపొందినా, మెజారిటీ సాధించడంలో వెనుకబడింది. కొన్ని వార్డుల్లో స్వల్ప ఓట్ల తేడాతో ఫలితాలు రావడం ఎన్నికల పోటీ తీవ్రతను సూచిస్తోంది. మొత్తంగా తొర్రూరు మున్సిపల్ ఎన్నికల ఫలితాలు స్థానిక రాజకీయాల్లో బీఆర్ఎస్ ఆధిపత్యాన్ని మరోసారి నిరూపించాయి.
ఈ ఫలితాలు భవిష్యత్ రాజకీయ సమీకరణాలపై ప్రభావం చూపే అవకాశం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. కాగా 1 వార్డు భూసాని జయమ్మ (బీఆర్ఎస్), 2 వార్డు తునం శ్రవణ్ (కాంగ్రెస్), 3 వార్డు తూర్పాటి రవి (బీఆర్ఎస్), 4 వార్డు పేర్ల జంపన్న (బీఆర్ఎస్), 5 వార్డు చాపల బాపురెడ్డి (కాంగ్రెస్), 6 వార్డు పెదగాని కళావతి (కాంగ్రెస్), 7 వార్డు మాడుగుల భవానీ లత (బీఆర్ఎస్), 8 వార్డు అల్లం శ్యామల (బీఆర్ఎస్), 9 వార్డు కిన్నెర కవిత (బీఆర్ఎస్), 10 వార్డు ముద్దసాని సురేష్ (కాంగ్రెస్), 11 వార్డు కర్నె నాగరాజ్ (బీఆర్ఎస్), 12 వార్డు దరావత్ పద్మ (బీఆర్ఎస్), 13 వార్డు బసనబోయిన ఐలమ్మ (కాంగ్రెస్), 14 వార్డు సోమ రజినిరాజశేఖర్ (కాంగ్రెస్), 15 వార్డు చకిలేల అలివేణి (బీఆర్ఎస్), 16. జాతోతు భద్రూ (కాంగ్రెస్) విజయం సాధించారు.

## మరిపెడలో..

మరిపెడ మున్సిపాలిటీలో మొత్తం 15 వార్డులకు గాను కాంగ్రెస్ 8, బీఆర్ఎస్ 6, స్వతంత్రులు ఒక్కరు విజయం సాధించారు. 1వ వార్డు ఇస్లావత్ తిరుపతి (కాంగ్రెస్), 2వ వార్డు బానోత్ భద్రమ్మ (బీఆర్ఎస్), 3వ వార్డు బానోత్ కిషన్ (బీఆర్ఎస్), 4వ వార్డు మెరుగు రాము (కాంగ్రెస్), 5వ వార్డు బోడ భాస్కర్ (బీఆర్ఎస్), 6వ వార్డు కలం సునీత (కాంగ్రెస్), 7వ వార్డు మండం కాంతమ్మ (కాంగ్రెస్), 8వ వార్డు ప్రగతి విసారపు (కాంగ్రెస్), 9వ వార్డు గుగులోత్ నీలా (కాంగ్రెస్), 10వ వార్డు బేబీ శ్రీ (బీఆర్ఎస్), 11వ వార్డు లావుడియా సత్యవతి (యుగంధర్) (బీఆర్ఎస్), 12వ వార్డు గంట్ల గౌతమ్ రెడ్డి (ఇండి), 13వ వార్డు గంట్ల సుజాత మహిపాల్ రెడ్డి (బీఆర్ఎస్), 14వ వార్డు జాటోత్ సురేష్ (కాంగ్రెస్), 15వ వార్డు లునావత్ రమేష్ (కాంగ్రెస్) విజయం సాధించారు.



## స్టేషన్ ఘనపూర్ లో..

స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీలోని మొత్తం 18 వార్డులకుగాను 13 స్థానాల్లో కాంగ్రెస్, ఐదు స్థానాల్లో బీఆర్ఎస్ విజయం సాధించింది. 1వార్డులో తాటికొండ మధు (బీఆర్ఎస్), 2వార్డులో గుర్రం హరినాథ్ (కాంగ్రెస్), 3వార్డులో గుర్రం హైమా (కాంగ్రెస్), 4వార్డులో బూర్ల రాజేశ్వర్ (బీఆర్ఎస్), 5వార్డులో చల్ల రమ్య (బీఆర్ఎస్), 6వార్డులో బలగాని అనిల్ గౌడ్ (బీఆర్ఎస్), 7వార్డులో అన్నెపు సుమలత (కాంగ్రెస్), 8వార్డులో పొన్న రాజేష్ (బీఆర్ఎస్), 9వార్డులో సంపత్ రాజ్ (కాంగ్రెస్), 10వార్డులో తోకల అనూష (కాంగ్రెస్), 11వార్డులో నీల రాజమ్మ (కాంగ్రెస్), 12వార్డులో గట్టు సంగీత (కాంగ్రెస్), 13వార్డులో తాటికొండ వినయ్ కుమార్ (కాంగ్రెస్), 14వార్డులో పెసరు కృష్ణవేణి (కాంగ్రెస్), 15వార్డులో బొల్లు లక్ష్మి (కాంగ్రెస్), 16వార్డులో అంగడి రజిత (కాంగ్రెస్), 17వార్డులో పొన్నం స్వరూప (కాంగ్రెస్), 18వార్డులో పొన్న రవి (కాంగ్రెస్) విజయం సాధించారు.

## నర్సంపేటలో..

నర్సంపేట మున్నిపాలిటీలో కాంగ్రెస్ హవా కొనసాగింవది. ఆధ్యంతం కాంగ్రెస్ తన పట్టును కొనసాగించింది. నర్సంపేట మొత్తం 30 వార్డులకు గాను కాంగ్రెస్ 20, బీఆర్ఎస్ 7, బీజేపీ, సీపీఎం, ఇండిపెండెంట్లు ఒక్కో స్థానంలో విజయం సాధించారు. వారి వివరాలు.. 1 వ వార్డు కొత్త కొండా మేఘన (కాంగ్రెస్), 2వ వార్డు కొంపల్లి వీణ (కాంగ్రెస్), 3 వ వార్డు మూతినేని వెంకన్న (కాంగ్రెస్), 4 వార్డు బీరం భరత్ రెడ్డీ (కాంగ్రెస్), 5వ వార్డు పొన్నాల మనిషా (కాంగ్రెస్), 6 వ వార్డు పొన్నం నర్సింహా రెడ్డి (కాంగ్రెస్), 7 వ వార్డు గంధం నరేందర్ (కాంగ్రెస్), 8 వ వార్డు అభ్యర్థి దొంగల్ రజిత –సురేష్ (స్వతంత్ర), 9 వ వార్డు కట్ట–కిర్తిదుశ్యంత్ రెడ్డి (బీఆర్ఎస్), 10 వ వార్డు హనుమకొండ శ్రీధర్ (సీపీఎం), 11 వ వార్డు చీకటి స్వరూప (కాంగ్రెస్), 12 వ వార్డు ఇస్లావత్ రమ–గోపి (కాంగ్రెస్), 13 వ వార్డు మాతృ నాయక్ (కాంగ్రెస్), 14 వ వార్డు బుస శిరీష యాదవ్ (బీఆర్ఎస్), 15 వ వార్డు ఏపూరి శ్రీనివాస్ రెడ్డి (కాంగ్రెస్), 16 వ వార్డు బానోత్ నవీన్ నాయక్ (బీఆర్ఎస్), 17 వ వార్డు అయూబ్ ఖాన్ (కాంగ్రెస్), 18 వార్డు దోమటి రమ్య–సంతోష్ (బీఆర్ఎస్), 19 వ వార్డు ఎలుకంటి విజయ్ (కాంగ్రెస్), 20 వ వార్డు శ్రీ రామోజీ రోజా రాణి (కాంగ్రెస్), 21 వార్డు బండి ప్రవీణ్ (బీఆర్ఎస్), 22వ వార్డు బాణాల ప్రసన్న కుమారి (కాంగ్రెస్), 23 వార్డు మంద రిషిత (బీఆర్ఎస్), 24వ వార్డు బత్తిని రాజేందర్ (కాంగ్రెస్), 25వ వార్డు పెండెం శ్రీ లక్ష్మి (కాంగ్రెస్), 26 వార్డు మండల శ్రీదేవి (బీఆర్ఎస్), 27వ వార్డు ములుకల వినోదసాంబయ్య (కాంగ్రెస్), 28వ వార్డు జూలూరి రోజా రాణి–మనిష్ గౌడ్ (బీజేపీ), 29 వ వార్డు వేముల సంధ్య–సాంబయ్య (కాంగ్రెస్), 30వ వార్డు బండి ప్రవీణ్ (బీఆర్ఎస్) విజయం సాధించారు.

## జనగామలో..

జనగామ మున్సిపాలిటీలో మొత్తం 30 వార్డులకు గాను కాంగ్రెస్ 12, బీఆర్ఎస్ 13, సీపీఎం 1, ఇండిపెండెట్లు నలుగురు విజయం సాధించారు. 1 వ వార్డు సజ్జ దుర్గాప్రసాద్ (బీఆర్ఎస్), 2 వ వార్డు రామగల విజయ్ (కాంగ్రెస్), 3 వ వార్డు బూడిద జ్యోతి (సీపీఎం), 4 వ వార్డు మంత్రి సుమలత (కాంగ్రెస్), 5 వ వార్డు మిద్దెపాక భాస్కర్ (బీఆర్ఎస్ రెబల్), 6 వ వార్డు బుక్క భరద్వాజ్ (కాంగ్రెస్), 7 వ వార్డు సాజిద్ కమర్ (బీఆర్ఎస్), 8 వ వార్డు సందుపట్ల మంజుల (ఇండి), 9 వ వార్డు గుడిగంటి వెన్నెల (బీఆర్ఎస్), 10 వ వార్డు నేరేటి రజిని (కాంగ్రెస్), 11వ వార్డు ఎనగందుల అనూష (బీఆర్ఎస్), 12వ వార్డు వంగ ఉమా (కాంగ్రెస్), 13 వ వార్డు పానుగంటి సువార్త (బీఆర్ఎస్), 14 వ వార్డు తిరువెల్లా అండాలు (కాంగ్రెస్), 15 వ వార్డు మారబోయిన పాండు (ఇండి), 16వ వార్డు కందుకుంట్ల సుశీల (కాంగ్రెస్), 17వ వార్డు ఉడుగుల కిష్టయ్య (బీఆర్ఎస్), 18 వ వార్డు గోపగాని సుగుణాకర్ (బీఆర్ఎస్), 19 వ వార్డు దోర్నాల అనిత (కాంగ్రెస్), 20 వ వార్డు దామెర రాజు (బీఆర్ఎస్), 21 వ వార్డు మామిడాల రజిత (బీఆర్ఎస్), 22 వ వార్డు కడకంచి శ్రీనివాస్ బాలామణి (కాంగ్రెస్), 23 వ వార్డు భూష పర్వతాలు (ఇండి), 24 వ వార్డు గంగరబోయిన అనిత (బీఆర్ఎస్), 25 వ వార్డు పాముకుంట్ల ప్రసాద్ (కాంగ్రెస్), 26 వ వార్డు చేవెళ్లి మధు (బీఆర్ఎస్), 27వ వార్డు చెంచారపు కరుణాకర్ రెడ్డి (కాంగ్రెస్), 28 వ వార్డు మహమ్మద్ సమ్మద్ (బీఆర్ఎస్), 29 వ వార్డు ముత్యాల మౌనిక (బీఆర్ఎస్), 30 వ వార్డు నరసింహారెడ్డి లోకమంతా రెడ్డి (కాంగ్రెస్) విజయం సాధించారు.

## కేసముద్రంలో..

కేసముద్రం నూతన మున్సిపాలిటీలో మొత్తం 16 వార్డులకు గాను కాంగ్రెస్ 8, బీఆర్ఎస్ 8 స్థానాల్లో విజయం సాధించారు. 1వ వార్డు జాటోత్ సుజాత (బీఆర్ఎస్), 2వ వార్డు బానోత్ సునీత (కాంగ్రెస్), 3వ వార్డు దారావత్ కిషోర్ నాయక్ (కాంగ్రెస్), 4వ వార్డు దూడపాక కృష్ణ (బీఆర్ఎస్), 5వ వార్డు పురం రాజమణి (బీఆర్ఎస్), 6వ వార్డు పాయిరాల శరత్ (బీఆర్ఎస్), 7వ వార్డు రావుల వినయ్ రెడ్డి (బీఆర్ఎస్), 8వ వార్డు కనుకుల సుభద్ర (కాంగ్రెస్), 9వ వార్డు వేముల భారతి (కాంగ్రెస్), 10వ వార్డు మేకల శారద (బీఆర్ఎస్), 11వ వార్డు ఆగే రాము (బీఆర్ఎస్), 12వ వార్డు తరాల వీరేష్ (కాంగ్రెస్), 13వ వార్డు డాక్టర్ అల్లం రమ (కాంగ్రెస్), 14వ వార్డు బానోత్ అరుణకుమారి (బీఆర్ఎస్), 15వ వార్డు బానోత్ విజయ (కాంగ్రెస్), 16వ వార్డు వల్లందాస్ ఉమా (కాంగ్రెస్) విజయం సాధించారు.

## పరకాలలో..

పరకాల మున్సిపాలిటీలో మొత్తం మొత్తం 22 వార్డులకు గాను కాంగ్రెస్ 13, బీఆర్ఎస్ 6, బీజేపీ 3 స్థానాల్లో విజయం సాధించారు. 1వ వార్డు వెంకట స్వామి దుబాసి (బీఆర్ఎస్), 2వ వార్డు శ్యామల (బీఆర్ఎస్), 3వ వార్డు పోరండ్ల మౌనిక (కాంగ్రెస్), 4వ వార్డు ఏకు దివ్య (కాంగ్రెస్), 5వ వార్డు గౌడుగు రజిత (బీఆర్ఎస్), 6వ వార్డు రాణి తుమ్మల (బీఆర్ఎస్), 7వ వార్డు సునీల్ కుమార్ పావుశెట్టి (కాంగ్రెస్), 8వ వార్డు నల్లెల కుమార్ (కాంగ్రెస్), 9వ వార్డు బెజ్జంకి పూర్ణాచారి (బీజేపీ), 10వ వార్డు లావణ్య పసుల (కాంగ్రెస్), 11వ వార్డు గుడెల్లి సాధన్ కుమార్ (కాంగ్రెస్), 12వ వార్డు ఆకుల లావణ్య (బీజేపీ), 13వ వార్డు మాధవి లత (కాంగ్రెస్), 14వ వార్డు పడిదల దీప్తి (బీఆర్ఎస్), 15వ వార్డు విజయ్ కుమార్ (బీజేపీ), 16వ వార్డు బండి శ్రీదర్ (కాంగ్రెస్), 17వ వార్డు బొచ్చు సుభద్ర (కాంగ్రెస్), 18వ వార్డు రేగూరి కరుణ (బీఆర్ఎస్), 19వ వార్డు శ్రీనివాస్ కొయ్యడ (కాంగ్రెస్), 20వ వార్డు పాలకుర్తి శ్రీనివాస్ (కాంగ్రెస్), 21వ వార్డు సూదమల్ల రమేష్ (కాంగ్రెస్), 22వ వార్డు అల్లే దశరథం (కాంగ్రెస్) విజయం సాధించారు.

# కేయూలో 16 నుంచి జాతీయ సెమినార్


- విజయవంతం చేయండి
- రిజిస్ట్రార్ వి.రామచంద్రం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** కాకతీయ యూనివర్సిటీ రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఈ నెల 16, 17 తేదీల్లో నిర్వహించనున్న జాతీయ సెమినార్‌ను మేధావులు, పరిశోధకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కేయూ రిజిస్ట్రార్, సెమినార్ డైరెక్టర్ ఆచార్య వి. రామచంద్రం పిలుపునిచ్చారు. శుక్రవారం రాజనీతి శాస్త్ర విభాగంలో హెచ్.ఓ.డీ డాక్టర్ సంకినేని వెంకటయ్య అధ్యక్షతన జరిగిన సన్నాహక సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. "భారత దేశంలో సరళీకరణ అనంతరం జనరంజక విధానాలు" (Populist Policies in India post-Liberalization) అంశంపై కేయూ సెనెట్ హాల్ లో తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్టా రెడ్డి ముఖ్యఅతిథిగా, ప్రముఖ సామాజిక తత్వవేత్త ప్రొఫెసర్ కంచ ఐలయ్య ప్రధాన వక్తగా, ప్రముఖ సంపాదకులు, విశ్లేషకులు కె.శ్రీనివాస్, ఎన్.వేణుగోపాల్ హాజరరుకానున్నారు. రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సుకు దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి డెలిగేట్స్ హాజరవుతున్నట్లు రామచంద్రం తెలిపారు. అతిథులకు, పరిశోధకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా బోధన, బోధనేతర సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సన్నాహక సమావేశంలో బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ డాక్టర్ గడ్డం కృష్ణయ్య, అధ్యాపకులు డాక్టర్ వడ్లకొండ సత్యనారాయణ, డాక్టర్ వాడపల్లి నాగరాజు, పరిశోధక విద్యార్థులు బి.నరసింహారావు, డాక్టర్ జెట్టి రాజేందర్, జి.సురేష్, రుబీనా, ప్రశాంత్, శంకర్, చందు తదితరులు పాల్గొన్నారు.

## చెత్తను రోడ్లపై వేయకండి..

**కార్పొరేటర్ మరుపల్ల రవి**



**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** నగరంలోని 40వ డివిజన్ పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణకు ప్రజలు పూర్తిస్థాయిలో సహకరించాలని కార్పొరేటర్ మరుపల్ల రవి కోరారు. శుక్రవారం ఆయన డివిజన్ లోని పలు ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించారు. నానామియా తోట ఆంజనేయస్వామి దేవాలయం వద్ద ఉన్న డంపర్ బిన్ల వద్ద ప్రజలు వ్యర్థాలను ఇష్టారాజ్యంగా పారవేయడంపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. ఇంటిలోని చెత్తను, అక్కరకు రాని వస్తువులను మూటలు కట్టి డంపర్ బిన్ బయట వేయడం వల్ల ఆ ప్రాంతమంతా దుర్వాసన వెదజల్లుతోందని, దీనివల్ల స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. డంపర్ బిన్ పక్కన పేరుకుపోయిన వ్యర్థాలను కార్పొరేటర్ స్వయంగా పారిశుద్ధ్య కార్మికులతో కలిసి తొలగింపజేశారు. చెత్తను రోడ్లపై వేయకుండా మున్సిపల్ స్వచ్ఛ ఆటో సిబ్బందికే అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మిషన్ భగీరథ నీటి సరఫరా విషయంలో కూడా కార్పొరేటర్ పలు సూచనలు చేశారు. కొంతమంది యజమానులు మంచినీటి నల్లా కనెక్షన్లు తీసుకున్నప్పటికీ, వాటిని సక్రమంగా వాడకపోవడం వల్ల నీరు వృథాగా కాలువల్లోకి వెళ్తోందని మండిపడ్డారు. నీరు వృథా అవ్వడం వల్ల ఎగువ ప్రాంతాల వారికి తక్కువ ఒత్తిడితో నీరు అందుతోందని, కాలువల్లో నీరు నిలవడం వల్ల దోమలు పెరిగి రోగాలు వ్యాపిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరు తమ నల్లా కనెక్షన్లకు తప్పనిసరిగా 'ఆన్-ఆఫ్' వాల్వులను ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ మధుమోహన్ రెడ్డి, జవాన్లు కృష్ణ, రమేష్, ఆదాం తదితరులు పాల్గొన్నారు.

## కోటగుళ్లకు 'అర్ధనారీశ్వర తొడుగు'



**వరంగల్ వాయిస్, గణపురం :** కాకతీయుల అద్భుత కళాక్షేత్రం, ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం (కోటగుళ్లు) కు ములుగు జిల్లా వెంకటాపురం మండలానికి చెందిన తౌటిరెడ్డి భాస్కర్ రెడ్డి -స్వర్ణలత దంపతులు అరుదైన కానుకను సమర్పించారు. సుమారు రూ.80వేల వ్యయంతో తయారు చేయించిన నాగేంద్ర సహిత అర్ధనారీశ్వర తొడుగును శుక్రవారం వారు ఆలయానికి బహుకరించారు. ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి దంపతులు ఆలయంలో స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి, పట్టు వస్త్రాలను సమర్పించారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు జూలపల్లి నాగరాజు దంపతులకు ఆశీర్వచనాలు పలికి, తీర్థప్రసాదాలను అందజేశారు. దాతలను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. దేవాలయానికి అత్యంత విలువైన వెండి తొడుగును బహుకరించిన తౌటిరెడ్డి దంపతులకు కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసింది. ఇలాంటి సేవా కార్యక్రమాలు ఆలయ వైభవాన్ని మరింత పెంపొందిస్తాయని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నగరంపల్లి మాజీ సర్పంచ్ మాదాడి సత్యలక్ష్మి - నారాయణరెడ్డి, బైరెడ్డి మహేందర్ రెడ్డి-రమాదేవి, కొమ్మెర శ్రీనివాస్ రెడ్డి-శైలజ దంపతులు, భక్తులు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో రాజకీయాలకు తావులేదు

- ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వరంగల్ పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధియే ధ్యేయంగా పనిచేస్తున్నామని, రాజకీయాలకు అతీతంగా ప్రతి డివిజన్‌ను సమానంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి స్పష్టం చేశారు. 60వ డివిజన్ పరిధిలోని టీచర్స్ కాలనీ ఫేజ్-2లో రూ.115 లక్షల వ్యయంతో నిర్మించిన అంతర్గత సీసీ రోడ్లను, అలాగే శ్రీ అభయాంజనేయ - శ్రీ స్పటిక రాజరాజేశ్వర స్వామి క్షేత్ర అర్చ్‌ను ఆయన సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమైన అంశాలను ప్రస్తావించారు. పశ్చిమ నియోజకవర్గ ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిరంతరం శ్రమిస్తానని హామీ ఇచ్చారు. అభివృద్ధి పనులు చేపట్టే సమయంలో కొన్ని చోట్ల ఇబ్బందులు ఎదురవుతాయని, అటువంటప్పుడు ప్రజలు స్వచ్ఛందంగా సహకరించాలని కోరారు. పనుల వల్ల నష్టపోయిన వారికి ప్రభుత్వం తరపున న్యాయం చేస్తామన్నారు. స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం అభివృద్ధిని అడ్డుకుంటూ ప్రజలను తప్పుదోవ పట్టించడం సరికాదని హితవు పలికారు. రాజకీయాలు ఎన్నికల వరకే పరిమితం కావాలని, అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఇతర జిల్లాలతో పోలిస్తే మన ప్రాంతంలో రోడ్ల వెడల్పు, మౌలిక వసతుల కల్పనలో ఇంకా వెనుకబడి ఉన్నామని, ఆ లోటును భర్తీ చేస్తామని ఆవేదన వ్యక్తం చేశారు. ఓటు బ్యాంకు రాజకీయాలకు అతీతంగా, ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని కేవలం అభివృద్ధి కోసమే వినియోగిస్తామని నాయిని రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ అభినవ్ భాస్కర్, మాజీ కార్పొరేటర్ నాగరాజు, డివిజన్ అధ్యక్షుడు పున్నం, ముఖ్య నాయకులు సుధాకర్, మేరీ, యుగేందర్ పాల్గొన్నారు. అధికారుల తరపున ఈఈ రవి కుమార్, డీఈ సారంగం, పెద్ద సంఖ్యలో కాలనీ వాసులు హాజరయ్యారు.


## బసవేశ్వరుని మార్గంలో ధర్మాచరణ సాగించాలి

**దేవాదాయ శాఖ డీసీ సునీత**



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** మహాత్మా బసవేశ్వరుడు చూపిన మార్గదర్శనంలో వీరశైవ లింగాయతులు ధర్మాచరణ కలిగి ఉంటూ, ఇతరులకు ఆదర్శప్రాయంగా నిలవాలని దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ సునీత పిలుపునిచ్చారు. చారిత్రాత్మక వేయి స్తంభాల దేవాలయ ప్రాంగణంలో శుక్రవారం ఉదయం రాష్ట్ర వీరశైవ లింగాయత్/ లింగ బలిజ సంఘం రూపొందించిన 2026 సంవత్సర క్యాలెండర్, డైరీని ఆమె ఆవిష్కరించారు. ఆలయ ప్రధాన అర్చకులు, రాష్ట్ర అర్చక సమాఖ్య అధ్యక్షులు గంగు ఉపేంద్ర శర్మతో కలిసి డైరీని విడుదల చేసిన అనంతరం ఆమె మాట్లాడుతూ.. లింగాయత్ సమాజానికి సంబంధించిన పూర్తి సమాచారంతో, ఆకర్షణీయంగా డైరీని తీర్చిదిద్దడం పట్ల నిర్వాహకులను అభినందించారు. ప్రధాన అర్చకులు గంగు ఉపేంద్ర శర్మ మాట్లాడుతూ.. వీరశైవులు సహజంగానే శివారాధకులని, బసవేశ్వరుడి ప్రేరణతో భక్తి భావంతో సమాజ హితం కోసం, సమభావనతో జీవిస్తారని కొనియాడారు. ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమంలో భాగస్వాములు కావడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వీరశైవ లింగాయత్ సంక్షేమ సంఘం జిల్లా ప్రతినిధులు పట్నం శెట్టి వీర సోమయ్య, నానం రాజయ్య, గుండవరం విధుమౌళి, పట్నం శెట్టి శైలేష్ ప్రసాద్, దుర్గమ్మ సమ్మయ్య, పెనాల సమ్మయ్య, వెన్న కోటేశ్వరరావు, సాయం సాంబయ్య, దుర్గం మల్లికార్జున్ పాల్గొన్నారు. అలాగే యువజన కమిటీ అధ్యక్షులు వుప్పు శివకుమార్ (సునీల్), రాచర్ల సాయి, వుప్పు సతీష్ తదితరులు హాజరయ్యారు.

## మహాశివరాత్రి వేడుకలకు సర్వం సిద్ధం



**వరంగల్ వాయిస్, శాయంపేట :** మండల కేంద్రంలోని ఆరు శతాబ్దాల చరిత్ర కలిగిన అతి పురాతన శ్రీ మత్స్యగిరి స్వామి దేవాలయ ప్రాంగణంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు దేవాలయ చైర్మన్ సామల బిక్షపతి తెలిపారు. శుక్రవారం ఆయన ఆలయ ప్రాంగణంలో విలేకరులతో మాట్లాడుతూ ఉత్సవాల వివరాలను వెల్లడించారు. ఈ నెల 15న ఆదివారం నాడు నిర్వహించే ప్రత్యేక కార్యక్రమాల పట్టిక ఇలా ఉంది. ఉదయం 5:00 గంటలకు సుప్రభాత సేవ, ప్రథమ రుద్రాభిషేకం, ఉదయం 6:00 నుంచి రాత్రి 9:00 వరకు భక్తులచే నిరంతర అభిషేకాలు, ప్రత్యేక పూజలు, రాత్రి 9:30 గంటలకు శివపార్వతుల కళ్యాణ మహోత్సవం, రాత్రి 12:00 గంటలకు లింగోద్భవ కాల పూజ, అనంతరం శివపార్వతుల పంచలోహ విగ్రహాల గ్రామ ఊరేగింపు. ఆరు శతాబ్దాల నాటి ఈ పుణ్యక్షేత్రంలో జరిగే వేడుకలకు భక్తులు భారీగా తరలివచ్చే అవకాశం ఉన్నందున, ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని, స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి, కృపాకటాక్షాలకు పాత్రులు కావాలని ఈ సందర్భంగా చైర్మన్ కోరారు.

## రేపు 'వటవృక్ష' కళ్యాణ మహోత్సవం

**వరంగల్ వాయిస్, కాశీబుగ్గ:** వరంగల్ నగరం ఎల్బీనగర్ ఆదర్శ వీధిలోని హిందూ ముక్తిస్థల్ ఆవరణలో రేపు శ్రీ లక్ష్మీనారాయణ శివపార్వతుల వటవృక్ష కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు వంగర భాస్కర్, గోసికొండ సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. హిందూ ముక్తిస్థల్ ఆవరణ, ఆదర్శ వీధి, ఎల్బీనగర్ లో శనివారం ఉదయం 11 గంటల 16 నిమిషాలకు ప్రసిద్ధ వేద పండితులు గజ్జల రాజ్ కుమార్ శాస్త్రి, కోడం ప్రవీణ్ కుమార్ శాస్త్రి, రాచర్ల రాజు శాస్త్రి ఆధ్వర్యంలో వేద మంత్రోచ్చారణల మధ్య ఈ శాస్త్రోక్త కళ్యాణం జరగనుంది. ప్రకృతి ఆరాధనలో భాగంగా నిర్వహిస్తున్న ఈ విశిష్ట వటవృక్ష కళ్యాణ మహోత్సవానికి భక్తులు, కాలనీ వాసులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారి కృపకు పాత్రులు కావాలని నిర్వాహక ప్రతినిధులు కోరారు.

## మృతుడి కుటుంబానికి చల్లా పరామర్శ




**వరంగల్ వాయిస్, నడికూడ :** మండలంలోని పులిగిల్ల గ్రామ నివాసి, జిల్లా రైతుబంధు సమితి మాజీ కన్వీనర్ బొల్లె భిక్షపతి మృతి పట్ల పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న భిక్షపతి శుక్రవారం తుదిశ్వాస విడిచారు. ఈ విషయం తెలిసిన వెంటనే చల్లా ధర్మారెడ్డి పులిగిల్ల గ్రామానికి చేరుకుని, భిక్షపతి పార్థివ దేహాన్ని సందర్శించారు. ఆయన భౌతిక కాయంపై పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా భిక్షపతి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. పార్టీకి, రైతు సంక్షేమానికి భిక్షపతి చేసిన సేవలను ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వెంట నడికూడ మండల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువజన విభాగం నాయకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని నివాళులర్పించారు.

## స్టడీ మెటీరియల్ పంపిణీ



**వరంగల్ వాయిస్, దామెర :** మండలంలోని పసరగొండ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు శ్రీరామ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు వేల్పుల రాజ్ కుమార్ పాల్గొని విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించేందుకు ఇటువంటి సహాయ కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు. 10వ తరగతి బోర్డు పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులను ప్రోత్సహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ, విద్యార్థుల భవిష్యత్తు కోసం కృషి చేస్తున్న శ్రీరామ్ ఫౌండేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఫౌండేషన్ సభ్యులు, గందు ముఖేష్, పసరగొండ గ్రామ ఉపసర్పంచ్ మంద మనోజ్ కుమార్, వార్డ్ మెంబర్ చెక్క సతీష్, ప్రధానోపాధ్యాయులు మధుకర్ సామ్యూల్, ఉపాధ్యాయులు మొగిలి, రాజయ్య, ఈర్యా వేణుగోపాల్, నాగరాజు వేణుమాధవ్, శరత్ కుమార్, పాఠశాల సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

## పర్వతగిరిలో నెల్లూరు వ్యక్తి అదృశ్యం



**వరంగల్ వాయిస్, పర్వతగిరి :** నెల్లూరు జిల్లాకు చెందిన ఓ వ్యక్తి పర్వతగిరి మండల పరిధిలో అదృశ్యమైనట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు పర్వతగిరి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. నెల్లూరు జిల్లా ఉదయగిరి మండలం చర్లోపల్లికి చెందిన కంబగిరి కొండయ్య (మేస్త్రీ) గత 30 ఏళ్లుగా పర్వతగిరి మండలంలో ఉంటూ పనులు చేసుకుంటున్నారు. ప్రస్తుతం ఆయన రోళ్లకల్ గ్రామంలో నివాసం ఉంటున్నారు. నెల్లూరు జిల్లా మర్రిపాడు మండలం బ్రాహ్మణపల్లికి చెందిన యేసుతోక లక్ష్మయ్య (54) అనే వ్యక్తి గత ఏడేళ్లుగా కొండయ్య వద్ద కూలీగా పనిచేస్తున్నాడు. మద్యానికి బానిసైన లక్ష్మయ్య, గత నెల 24న బాగా మద్యం సేవించి వడ్లకొండ గ్రామంలో పడి ఉన్నాడు. మేస్త్రీ కొండయ్య అతడిని ఇంటికి తీసుకువచ్చి, భోజనం పెట్టించి పడుకోబెట్టారు. అయితే, జనవరి 25న తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో ఎవరికీ చెప్పకుండా లక్ష్మయ్య ఇంట్లో నుంచి వెళ్లిపోయాడు. చుట్టుపక్కల వెతికినా ఆచూకీ లభించకపోవడంతో మేస్త్రీ కొండయ్య పోలీసులకు ఫిర్యాదు చేశారు. అదృశ్యమైన యేసుతోక లక్ష్మయ్య ఆచూకీ తెలిసిన వారు వెంటనే పర్వతగిరి పోలీస్ స్టేషన్: 8712685028, పర్వతగిరి ఎస్సై : 8712685242 నంబర్లకు సమాచారం అందించాలని పోలీసులు కోరుతున్నారు:

# మనోహర్ ఆశయాల సాధనకు పోరాడాలి

◆ గాదె ప్రభాకర్ రెడ్డి



**వరంగల్ వాయిస్, పరకాల :** సీపీఎం పార్టీ ఆశయ సాధన కోసం తుది శ్వాస వరకు శ్రమించిన మహోన్నత నాయకుడు కామ్రేడ్ రౌతూ మనోహర్ అని, ఆయన చూపిన బాటలో పోరాడటమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని సీపీఎం హనుమకొండ జిల్లా కార్యదర్శి గాదె ప్రభాకర్ రెడ్డి అన్నారు. పరకాల వ్యవసాయ మార్కెట్ ఎదురుగా ఉన్న రౌతూ మనోహర్ స్థూపం వద్ద ఆయన వర్ధంతి సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి ప్రభాకర్ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు దొగ్గల తిరుపతి అధ్యక్షతన స్మారక సభ జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. పరకాల ప్రాంతంలో సీపీఎం పార్టీ నిర్మాణంలో మనోహర్ పోషించిన పాత్ర అజరామరమని కొనియాడారు. పేదలు, వ్యవసాయ కూలీలు, హమాలీల సమస్యల పరిష్కారం కోసం ఆయన జీవితాంతం కృషి చేశారని గుర్తు చేశారు. బతికి ఉన్నంత కాలం ప్రజా సేవ చేయడమే కాకుండా, మరణానంతరం కూడా తన దేహాన్ని కాకతీయ మెడికల్ కాలేజీకి దానం చేసి సమాజం పట్ల తనకున్న నిబద్ధతను చాటుకున్నారని ప్రశంసించారు. పార్టీ పత్రికను నడపడంలో, ఇతర ప్రజా సంఘాలను బలోపేతం చేయడంలో ఆయన కీలకంగా వ్యవహరించారన్నారు. ఈ కార్యక్రమంలో మనోహర్ కుమారులు, సామాజిక ఉద్యమకారుడు రౌతు రమేష్ కుమార్, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ అజయ్ కుమార్ మాట్లాడుతూ.. సమాజం పట్ల అవగాహన కలిగి ఉండాలని, అణగారిన వర్గాల కోసం పనిచేయాలని తండ్రి తమను తీర్చిదిద్దారని, ఆయన ఆశయ సాధన కోసమే పనిచేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మరో కుమారుడు శ్రీరాములు, సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొట్ల చక్రపాణి, సీపీఐ సీనియర్ నాయకులు ఇల్లందుల రాములు, పట్టణ నాయకులు బొచ్చు కళ్యాణ్, ఈశ్వర్, ప్రజా సంఘాల నేతలు నక్క చిరంజీవి, లంకదాసరి అశోక్, బొట్ల ప్రభాకర్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఉచిత దంత, కంటి వైద్య శిబిరం

### 300 మంది విద్యార్థులకు పరీక్షలు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం జరగాలంటే విద్యార్థులు శారీరకంగా ధృడంగా ఉండాలని, అందుకోసం బాల్యంలోనే ఆరోగ్య సమస్యలపై అవగాహన అవసరమని స్ప్రింగ్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షురాలు బోయినపల్లి రాధా అన్నారు. సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం లష్కర్ బజార్ ప్రభుత్వ ప్రాక్టీసింగ్ ప్రైమరీ స్కూల్‌లో ఉచిత దంత, కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో దివ్య దంత వైద్యశాల వైద్యులు డాక్టర్ దివ్య రావు, డాక్టర్ అఖిల్, శరత్ ఐ హాస్పిటల్ సిబ్బంది పాల్గొని సుమారు 300 మంది విద్యార్థులకు, ఉపాధ్యాయులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. విద్యార్థుల దంత సమస్యలను పరిశీలించి, ఉచితంగా టూత్ పేస్టులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ అఖిల్ విద్యార్థులకు 'ఓరల్ హైజిన్'పై అవగాహన కల్పిస్తూ, దంతాలను ఎలా శుభ్రం చేసుకోవాలో ప్రత్యక్ష ప్రదర్శన ద్వారా వివరించారు. దృష్టి లోపాలతో బాధపడుతున్న విద్యార్థులను గుర్తించి, వారికి తగిన సూచనలు, అవసరమైన వారికి 'రెఫరల్ స్లిప్స్' అందజేశారు. సొసైటీ అధ్యక్షురాలు రాధా మాట్లాడుతూ.. ప్రస్తుతం చిన్నారుల్లో దృష్టి, దంత సమస్యలు అధికమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సామాజిక సేవలో భాగంగా ప్రతినెలా ఏదో ఒక ప్రభుత్వ పాఠశాలను సందర్శించి వైద్య సేవలు అందించాలని ఆమె వైద్యులను కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, స్ప్రింగ్ వెల్ఫేర్ సొసైటీ జనరల్ సెక్రెటరీ అలీమ్, విద్యార్థులు, సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

## మార్చిలో 'కెమికల్ సైన్సెస్' సదస్సు

### పోస్టర్‌ను ఆవిష్కరించిన వీసీ ప్రతాప్ రెడ్డి



**వరంగల్ వాయిస్, కేయూ క్యాంపస్ :** కాకతీయ విశ్వవిద్యాలయ రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో వచ్చే నెల మార్చి 16, 17 తేదీల్లో రెండు రోజుల పాటు నిర్వహించనున్న జాతీయ సదస్సు గోడపత్రికను వైస్ ఛాన్సలర్ ఆచార్య ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం కలిసి ఆవిష్కరించారు. "కరెంట్ రీసెర్చ్ ఇన్ కెమికల్ సైన్సెస్" అనే అంశంపై ఈ ప్రతిష్టాత్మక సదస్సు జరగనుంది. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, రసాయన శాస్త్రంలో వస్తున్న తాజా మార్పులు, ఆధునిక ఆవిష్కరణలు, పరిశోధనా ధోరణులపై ఈ సదస్సులో విశ్లేషణాత్మక చర్చలు జరుగుతాయని తెలిపారు. దేశవ్యాప్తంగా ఉన్న రసాయన శాస్త్రవేత్తలు, పరిశోధకులు మరియు నిపుణులు ఈ వేదికపై తమ పరిశోధనా పత్రాలను సమర్పించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రసాయన శాస్త్ర విభాగాధిపతి ఆచార్య ఎన్.వాసుదేవ రెడ్డి, డీన్ ఆచార్య జి.హనుమంతు, ఆచార్యులు టి.సవితా జ్యోత్స్న, ఎస్.జ్యోతి పాల్గొన్నారు. అలాగే పాలక మండలి సభ్యురాలు ఆచార్య బి.రమ, ఆచార్య ఆర్.మల్లికార్జున రెడ్డి, డాక్టర్ కె.మమత, డాక్టర్ ఎస్.రంగారెడ్డి, డాక్టర్ ఎన్.శ్రీనివాస్, డాక్టర్ కవిత, డాక్టర్ వినుత, డాక్టర్ నాగేశ్వర్ రావు, డాక్టర్ సృజన తదితర బోధనా సిబ్బంది హాజరయ్యారు.

# కేయూలో 'క్యాష్' ఫలితాలు విడుదల

◆ 45 మంది అధ్యాపకులకు పదోన్నతులు
◆ ఉత్తర్వులు అందజేసిన వీసీ ప్రతాప్ రెడ్డి



**వరంగల్ వాయిస్, కేయూ క్యాంపస్ :** కాకతీయ విశ్వవిద్యాలయ బోధనా సిబ్బందికి సంబంధించి కెరీర్ అడ్వాన్స్‌మెంట్ స్కీం ఫలితాలను వైస్ ఛాన్సలర్ ఆచార్య కె.ప్రతాప్ రెడ్డి శుక్రవారం విడుదల చేశారు. రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం సమక్షంలో పదోన్నతి పొందిన అధ్యాపకులకు ఆయన ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా వీసీ ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ.. అధ్యాపకులు నాణ్యమైన బోధనతో పాటు సమగ్ర పరిశోధనలపై దృష్టి సారించాలని సూచించారు. విశ్వవిద్యాలయ ప్రతిష్టను అంతర్జాతీయ స్థాయిలో ఇనుమడింపజేయడంలో పరిశోధనలు కీలకమని పేర్కొన్నారు. గత నవంబర్ నెలలో నిర్వహించిన ఇంటర్వ్యూల ఆధారంగా మొత్తం 45 మందికి వివిధ హోదాల్లో పదోన్నతులు కల్పించారు. ఈ సందర్భంగా ఇద్దరు ఆచార్యులకు సీనియర్ ప్రొఫెసర్ హోదాకు, తొమ్మిది మంది సహ ఆచార్యులకు ఆచార్యులుగా, 29 మంది సహాయ ఆచార్యులకు సహ ఆచార్యులుగా, ముగ్గురు సహాయ ఆచార్యులకు సెలక్షన్ గ్రేడ్ సహ ఆచార్యులుగా, ఇద్దరు సహాయ ఆచార్యులకు సీనియర్ స్కేల్ పదోన్నతులు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అకుట్ బాధ్యులు ఆచార్య బి. వెంకట్రామరెడ్డి, ఉప రిజిస్ట్రార్ పంజాల శ్రీధర్, ఇతర అకుట్ ప్రతినిధులు, అడ్మినిస్ట్రేషన్ విభాగ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. పదోన్నతులు పొందిన అధ్యాపకులను పలువురు తోటి అధ్యాపకులు అభినందించారు.

# పరకాలలో 'హస్తం' ప్రభంజనం















◆ 13 వార్డుల్లో గెలుపుతో మున్సిపల్ పీఠం కైవసం

**వరంగల్ వాయిస్,పరకాల:** పరకాల పురపాలక ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించింది. మొత్తం 22 వార్డులకు గాను కాంగ్రెస్ పార్టీ 13 వార్డుల్లో విజయం సాధించి, స్పష్టమైన మెజారిటీతో మున్సిపల్ పీఠాన్ని దక్కించుకుంది. శుక్రవారం ఉదయం ప్రారంభమైన ఓట్ల లెక్కింపులో మొదటి రౌండ్ నుండే కాంగ్రెస్ అభ్యర్థులు తమ ఆధిక్యాన్ని ప్రదర్శించారు. కాంగ్రెస్ నుంచి 3వ వార్డు పోరండ్ల మౌనిక, 4వ వార్డు ఏకు దివ్య, 7వ వార్డు పావుశెట్టి సునీల్ కుమార్, 8వ వార్డు నల్లెల కుమార్, 10వ వార్డు పసుల లావణ్య రమేష్ , 11వ వార్డు గూడెల్లి సదన్ కుమార్, 13వ వార్డు బొచ్చు మాధవి లత, 16వ వార్డు బండి శ్రీధర్, 17వ వార్డుబొచ్చు సుభద్ర సాల్మన్, 19వ వార్డు కొయ్యడ శ్రీనివాస్, 20వ వార్డు పాలకుర్తి శ్రీనివాస్, 21 వ వార్డు సూదమల్ల రమేష్ , 22వ వార్డు ఆల్లె దశరథం గెలుపొందారు.

## కాంగ్రెస్ శ్రేణుల విజయ సంబరాలు



**వరంగల్ వాయిస్, శాయంపేట:** భూపాలపల్లి నియోజకవర్గ కేంద్రంలోని మున్సిపాలిటీని కాంగ్రెస్ పార్టీ ఘనవిజయంతో కైవసం చేసుకోవడంతో శాయంపేట మండల కేంద్రంలో పండగ వాతావరణం నెలకొంది. శుక్రవారం స్థానిక బస్టాండ్ కూడలిలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తలు బాణసంచా కాల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. "భూపాలపల్లి.. కాంగ్రెస్ అడ్డా" అంటూ నినాదాలతో కూడలిని హోరెత్తించారు. ప్రజలు కాంగ్రెస్ పాలనపై నమ్మకంతోనే ఈ విజయాన్ని అందించారని, రాబోయే రోజుల్లో నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని నాయకులు ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకుడు చిందం రవి, పరకాల ఏఎంసీ వైస్ చైర్మన్ మారేపల్లి రవీందర్, నిమ్మల రమేష్, చిట్టి రెడ్డి రాజిరెడ్డి, బాసని మార్కండేయ, గ్రామ శాఖ అధ్యక్షుడు వరదరాజు, ఉపాధ్యక్షుడు మారపల్లి కటయ్య, మామిడి సుదర్శన్, బాబు, కొమ్మల పరమేశ్వర్, వీరన్న తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డ్రంకెన్ డ్రైవ్ లో 14 మందికి జరిమాన

**వరంగల్ వాయిస్, కాశీబుగ్గ :** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించిన వాహనదారులపై పోలీసులు కఠిన చర్యలు తీసుకున్నారు. వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, అడిషనల్ డీసీపీ ఆర్.ప్రభాకర్ రావు, ఏసీపీ టి.సత్యనారాయణ పర్యవేక్షణలో ట్రాఫిక్ పోలీసులు చేపట్టిన తనిఖీల్లో పట్టుబడిన 14 మందిని శుక్రవారం కోర్టులో హాజరుపరిచారు. వరంగల్ స్పెషల్ జేఎఫ్సీఎం మేజిస్ట్రేట్ రాజ్ నిధి ఎదుట నిందితులను ప్రవేశపెట్టగా, నేరం నిరూపితమైనందుకు గాను వారికి జరిమానాలు విధించారు. మహబూబాబాద్ జిల్లా వావిలాల గ్రామానికి చెందిన గుగులోత్ శ్రీనివాస్ కు రూ.3500 జరిమానా విధించడంతో పాటు, రెండు రోజుల పాటు సామాజిక సేవ చేయాలని కోర్టు ఆదేశించింది. మిగిలిన 13 మంది వ్యక్తులకు కలిపి మొత్తం 14,300/- రూపాయల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలకు కూడా ముప్పు కలుగుతుందని వరంగల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కె.సుజాత పేర్కొన్నారు. నిబంధనలు అతిక్రమించే వారిపై నిరంతరం నిఘా ఉంటుందని, పట్టుబడితే కోర్టు ద్వారా కఠిన శిక్షలు తప్పవని ఆమె హెచ్చరించారు.

## అగ్నిప్రమాదాల నివారణకు ముందస్తు చర్యలు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** నగరంలో అగ్నిప్రమాదాలు జరగకుండా కట్టుదిట్టమైన ముందస్తు చర్యలు చేపట్టాలని వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని మేయర్ ఛాంబర్‌లో డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్, ఇంజనీరింగ్ విభాగం అధికారులతో అగ్నిమాపక నివారణ చర్యలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్ తో కలిసి మేయర్ పలు కీలక సూచనలు చేశారు. రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని మంటలు వ్యాపించకుండా రక్షణ చర్యలు చేపట్టాలని మేయర్ సూచించారు. హైదరాబాద్‌లో ఇటీవల జరిగిన ప్రమాదాలను ఉదాహరణగా చూపుతూ, వరంగల్‌లో అలాంటి ఘటనలు పునరావృతం కాకూడదని స్పష్టం చేశారు. నగరంలోని కమర్షియల్ షాపింగ్ కాంప్లెక్స్ లు, ఆసుపత్రులు, విద్యా సంస్థలు, లాడ్జీలు, ఫంక్షన్ హాళ్లలో డీఆర్ఎఫ్ అధికారులు తక్షణమే తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. బడా భవనాల్లోని సెల్లార్లను కేవలం పార్కింగ్ కోసమే వినియోగించాలని, ఇతర వ్యాపార కార్యకలాపాలకు వాడితే కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఫైర్ సేఫ్టీ పరికరాలు లేని భవనాల యజమానులకు వెంటనే నోటీసులు జారీ చేయాలని, రక్షణ పరికరాల ఏర్పాటును ప్రోత్సహించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో డీఎఫ్ఓ శంకర్ లింగం, ఈఈ మాధవి లత, ఎస్ఎఫ్ఓ రాజేశ్వర్ రావు, ఐటీ మేనేజర్ రమేష్, సీనియర్ అసిస్టెంట్ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బాధితుల వద్దకే వెళ్లి ఫిర్యాదు స్వీకరణ



◆ శాయంపేట పోలీసుల మానవీయత

**వరంగల్ వాయిస్, శాయంపేట :** ప్రమాద బాధితుల పట్ల శాయంపేట పోలీసులు మానవీయత చాటుకున్నారు. ఆసుపత్రిలో ఉన్న బాధితుల వద్దకే వెళ్లి స్వయంగా ఫిర్యాదు స్వీకరించి, కేసు నమోదు చేసి, అక్కడికక్కడే ఎఫ్ఐఆర్ కాపీని అందజేశారు. శాయంపేట గ్రామానికి చెందిన కొలగాని దేవేందర్ (తండ్రి: రామయ్య) వృత్తిరీత్యా లారీ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. శుక్రవారం తెల్లవారుజామున కాజీపేట నుంచి కిరాయి ముగించుకొని గోవిందాపూర్ శివారులోని బాలాజీ రోబో శాండ్ ప్లాంట్‌కు లారీతో వెళ్తున్నాడు. ఈ క్రమంలో ఉదయం 6:30 గంటల ప్రాంతంలో మందారిపేట గుట్టల వద్దకు చేరుకోగానే, తీవ్రమైన పొగమంచు కమ్మేసింది. ఎదురుగా వస్తున్న వాహనాన్ని గమనించి, దానిని తప్పించే క్రమంలో దేవేందర్ ఒక్కసారిగా బ్రేక్ వేయడంతో లారీ అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో దేవేందర్ లారీ కింద పడిపోయి తీవ్రంగా గాయపడ్డాడు. వెనుక వస్తున్న తోటి డ్రైవర్లు నిమ్మల సంతోష్, జలిగపు నాగరాజులు వెంటనే గమనించి 108 అంబులెన్స్‌లో పరకాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే, చికిత్స పొందుతూ దేవేందర్ ప్రాణాలు కోల్పోయాడు. విషయం తెలుసుకున్న శాయంపేట ఎస్సై జక్కుల పరమేశ్వర్ వెంటనే పరకాల ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకున్నారు. మృతుడి తల్లి కొలగాని రమ తీవ్ర విషాదంలో ఉండటంతో, ఆమెను పోలీస్ స్టేషన్‌కు పిలవకుండా ఆసుపత్రిలోనే ఆమె వద్ద నుంచి దరఖాస్తు స్వీకరించారు. కేసు నమోదు చేసిన అనంతరం, పోస్టుమార్టం ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయించి, మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు. అదే సమయంలో ఎఫ్ఐఆర్ కాపీని కూడా కుటుంబ సభ్యులకు అందజేసి తన వంతు సహకారాన్ని అందించారు. బాధితుల ఇబ్బందులను గుర్తించి సకాలంలో స్పందించిన ఎస్సై పరమేశ్వర్ తీరుపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# వార్డు ప్రజల రుణం తీర్చుకుంటా

## 9వ వార్డు బీజేపీ కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణాచారి



**వరంగల్ వాయిస్, పరకాల:** పరకాల మున్సిపాలిటీ ఎన్నికల్లో తనపై నమ్మకంతో రెండోసారి గెలిపించిన 9వ వార్డు ప్రజల రుణం తీర్చుకుంటానని బీజేపీ కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణాచారి అన్నారు. శుక్రవారం వెలువడిన ఫలితాల్లో ఆయన 361 ఓట్ల భారీ మెజారిటీతో ఘన విజయం సాధించారు. ఈ సందర్భంగా పూర్ణాచారి మాట్లాడుతూ.. వార్డు ప్రజలు తనను ఎల్లప్పుడూ సొంత మనిషిలా ఆదరించారని, వారి నమ్మకాన్ని వమ్ము చేయనని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో కాలనీ వాసులకు ఇచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకుంటానని, వార్డు అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తానని హామీ ఇచ్చారు. వరుసగా రెండోసారి తనను గెలిపించి కౌన్సిల్‌కు పంపినందుకు ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తన విజయం కోసం అహర్నిశలు కృషి చేసిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. వార్డు ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ, అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.

# ములుగు మున్సిపాలిటీలో 'హస్తం' హవా

- కొత్త పురపాలికలో కాంగ్రెస్ ఘనవిజయం
- ప్రశాంతంగా ముగిసిన కౌంటింగ్..
- 20 వార్డుల ఫలితాలు వెల్లడి

**వరంగల్ వాయిస్, ములుగు :** ములుగు జిల్లా కేంద్రం కొత్తగా మున్సిపాలిటీగా మారిన తర్వాత జరిగిన తొలి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తన జైత్రయాత్రను కొనసాగించింది. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన ఓట్ల లెక్కింపు ప్రక్రియ అత్యంత ప్రశాంతంగా, కట్టుదిట్టమైన భద్రత మధ్య ముగిసింది. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. నేతృత్వంలో మూడు రౌండ్లలో కౌంటింగ్ నిర్వహించి, మొత్తం 20 వార్డుల ఫలితాలను అధికారులు అధికారికంగా ప్రకటించారు. వెలువడిన ఫలితాల ప్రకారం, కాంగ్రెస్ పార్టీ అత్యధికంగా 12 వార్డుల్లో విజయం సాధించి మున్సిపల్ పీఠాన్ని కైవసం చేసుకుంది. బీఆర్ఎస్ పార్టీ 5 వార్డుల్లో, బీజేపీ 1 వార్డులో, స్వతంత్రులు 2 వార్డుల్లో విజయం సాధించారు. ఎన్నికల జనరల్ అబ్జర్వర్ గంగాధర్, అదనపు కలెక్టర్లు మహేందర్ జి, సంపత్ రావు కౌంటింగ్ హాల్స్‌ను నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రక్రియ పారదర్శకంగా జరిగేలా చూశారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో స్ట్రాంగ్ రూమ్‌లను తెరిచి, పోస్టల్ బ్యాలెట్లతో లెక్కింపు ప్రారంభించినట్లు కలెక్టర్ తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు పకడ్బందీగా ఏర్పాటు చేశామని, గెలుపొందిన అభ్యర్థులకు వెంటనే ఎన్నికల ధ్రువీకరణ పత్రాలను అందజేశామని ఆయన పేర్కొన్నారు. కొత్త మున్సిపాలిటీలో మెజారిటీ స్థానాలను గెలుచుకోవడంతో కాంగ్రెస్ శ్రేణులు ములుగు పట్టణంలో టపాసులు కాల్చి, మిఠాయిలు పంచుతూ సంబరాలు చేసుకున్నాయి. జిల్లా వ్యాప్తంగా కూడా కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన ఆధిక్యం దిశగా దూసుకుపోతోంది.

# కార్పొరేషన్లలో బీఆర్ఎస్ గల్లంతు

**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** 2026 తెలంగాణ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ఫలితాల్లో బీఆర్ఎస్‌కు గట్టి షాక్ తగిలింది. ఏడు కార్పొరేషన్లలో ఎన్నికలు జరిగితే ఒక్క చోట కూడా గట్టిపోటీ ఇవ్వలేకపోయారు. ఎన్నికలు జరిగిన నల్గొండ, నిజామాబాద్, రామగుండం, మహబూబ్‌నగర్, మంచిర్యాల, కొత్తగూడెం, కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్లలో బీఆర్ఎస్ ప్రభావం పూర్తిగా కనుమరుగైంది. గతంలో ఈ ప్రాంతాల్లో బలమైన పట్టున్న నేతలు ఉన్నప్పటికీ, ప్రజలు మాత్రం అధికార కాంగ్రెస్ వైపు మొగ్గు చూపారు. ముఖ్యంగా నల్గొండ వంటి చోట్ల కాంగ్రెస్ క్లీన్ స్వీప్ చేయగా, బీఆర్ఎస్ కనీసం పోటీ ఇవ్వలేకపోయింది. కొత్తగూడంలో కాంగ్రెస్, సీపీఐ మధ్య పోటీ జరిగింది. మహబూబ్ నగర్‌లోనూ కాంగ్రెస్ పార్టీదే ఆధిపత్యం. రామగుండంలో బీఆర్ఎస్ సింగిల్ డిజిట్ కే పరిమితమయింది. ఒకప్పుడు కంచుకోటలయిన నిజామాబాద్, కరీంనగర్ లలో బీజేపీ దూకుడు చూపించింది. కాంగ్రెస్ కూడా గట్టి పోటీ ఇచ్చింది. బీఆర్ఎస్ మూడో స్థానానికి పరిమితమైంది. కార్పొరేషన్ల పరిధిలోని డివిజన్లలో స్వతంత్రులు సైతం బీఆర్ఎస్ కంటే మెరుగైన ఫలితాలు సాధించడం ఆ పార్టీ స్థితికి అద్దం పడుతోంది. మొత్తం ఏడు కార్పొరేషన్లలో నాలుగు చోట్ల కాంగ్రెస్ స్పష్టమైన ఆధిక్యం చూపిస్తోంది. కొత్తగూడెంలో సీపీఐతో కలిసి పాలకవర్గాన్ని ఏర్పాటు చేయవచ్చు. కరీంనగర్ , నిజామాబాద్‌లో బీజేపీ మేయర్ అభ్యర్థులు ఉండే అవకాశం ఉంది.

# మార్చి 31లోగా 'సోలార్ గ్రామాల' లక్ష్యం పూర్తి కావాలి

- ఎన్‌పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి
- 37 గ్రామాల్లో యుద్ధ ప్రాతిపదికన పనులు..
- రైతులకు అదనపు ఆదాయమే ధ్యేయం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మోడల్ సోలార్ విలేజ్ పథకాన్ని నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం హన్మకొండలోని కార్పొరేట్ కార్యాలయం నుండి 9 సర్కిళ్ల ఎస్ఈలు, డీఈలు, రెడ్కో అధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎన్‌పీడీసీఎల్ పరిధిలోని 37 ఎంపిక చేసిన గ్రామాలను మార్చి 31వ తేదీలోపు పూర్తిస్థాయి మోడల్ సోలార్ గ్రామాలుగా తీర్చిదిద్దాలని స్పష్టం చేశారు. వ్యవసాయ అవసరాలకు సోలార్ విద్యుత్‌ను వాడుకోవడంతో పాటు, మిగిలిన కరెంటును గ్రిడ్‌కు అమ్మడం ద్వారా రైతులకు అదనపు ఆదాయం లభిస్తుందని వివరించారు.గ్రామాల్లో రూఫ్‌టాప్ సోలార్ సిస్టమ్స్ ఏర్పాటుకు అవసరమైన అన్ని మౌలిక వసతులను వెంటనే సిద్ధం చేయాలని, పనులు పూర్తయిన వెంటనే నెట్ మీటర్లను బిగించాలని అధికారులను ఆదేశించారు. రెడ్కో అధికారులతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ, క్షేత్రస్థాయిలో పనుల పురోగతిని పర్యవేక్షించాలని సూచించారు. ప్రభుత్వం ఈ పథకం కోసం భారీగా నిధులు వెచ్చిస్తోందని, ప్రతి అధికారి బాధ్యతగా పనిచేసి క్షేత్రస్థాయిలో సమస్యలను పరిష్కరించాలని సీఎండీ సూచించారు. ఈ సమావేశంలో డైరెక్టర్ టి.మధుసూదన్, సీఈలు వెంకట రమణ, శ్రవణ్ కుమార్, అశోక్, జీఎంలు శ్రీనివాస్, మల్లిఖార్జున్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# పుర పోరులో కవిత సంచలనం

- వడ్డేపల్లి మున్సిపాలిటీ 'జాగృతి' కైవసం
- ఫార్వర్డ్ బ్లాక్ గుర్తుపై పోటీ చేసి 8 స్థానాల్లో ఘనవిజయం



**వరంగల్ వాయిస్, గద్వాల :** తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో ఊహించని సంచలనం నమోదయ్యింది. జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గ పరిధిలోని వడ్డేపల్లి మున్సిపాలిటీని మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నేతృత్వంలోని తెలంగాణ జాగృతి వర్గం కైవసం చేసుకుంది. బీఆర్ఎస్ పార్టీతో విభేదాల అనంతరం, ఒంటరి పోరాటం మొదలుపెట్టిన కవితకు ఈ ఫలితం రాజకీయంగా పెద్ద ఊరటనిచ్చింది. మొత్తం 10 వార్డులున్న వడ్డేపల్లి మున్సిపాలిటీలో తెలంగాణ జాగృతి (ఫార్వర్డ్ బ్లాక్): 08 స్థానాలు, కాంగ్రెస్: 01 స్థానం, బీఆర్ఎస్: 01 స్థానం కైవసం చేసుకున్నాయి. తెలంగాణ జాగృతి అభ్యర్థులు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ గుర్తు అయిన 'సింహం' పై పోటీ చేస్తారని కవిత ముందుగానే ప్రకటించిన విషయం తెలిసిందే. జాగృతి నేత వడ్డేపల్లి శ్రీనివాస్ (శ్రీను) ఆధ్వర్యంలో బరిలోకి దిగిన అభ్యర్థులు ప్రభంజనం సృష్టించారు. గత నెల రోజులుగా కవిత స్వయంగా వీరికి అండగా నిలిచి వ్యూహరచన చేశారు. బీఆర్ఎస్ పార్టీతో విభేదాల అనంతరం కవిత రాజకీయ భవిష్యత్తుపై అనేక అనుమానాలు వ్యక్తమయ్యాయి. అయితే, తాజా ఎన్నికల్లో ఏకంగా ఒక మున్సిపాలిటీని కైవసం చేసుకోవడం ద్వారా ఆమె తన సత్తా చాటుకున్నారు. సొంత నియోజకవర్గాల్లో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీలకు గట్టి షాక్ ఇచ్చి వడ్డేపల్లిపై పట్టు నిలుపుకోవడం తెలంగాణ రాజకీయాల్లో ఇప్పుడు ఆసక్తికర చర్చకు దారితీసింది. ఈ విజయం రాబోయే రోజుల్లో కవిత రాజకీయ ప్రయాణానికి, కొత్త పార్టీ స్థాపన దిశగా వేస్తున్న అడుగులకు బలమైన పునాదిగా మారుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# జనగామలో ప్రశాంతంగా ముగిసిన కౌంటింగ్



- పారదర్శకతకు పెద్దపీట వేసిన యంత్రాంగం
- జనగామ, స్టేషన్ ఘన్‌పూర్ ఎన్నికల ఫలితాలు వెల్లడి..
- సహకరించిన వారందరికీ కలెక్టర్ కృతజ్ఞతలు

**వరంగల్ వాయిస్, జనగామ :** జిల్లాలోని జనగామ, స్టేషన్ ఘన్‌పూర్ మున్సిపాలిటీల ఓట్ల లెక్కింపు ప్రక్రియ అత్యంత ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా ముగిసిందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు. శుక్రవారం ఉదయం ప్రారంభమైన ఈ కౌంటింగ్ ప్రక్రియ పకడ్బందీ ఏర్పాట్ల మధ్య విజయవంతమైందని ఆయన పేర్కొన్నారు. జనగామ మున్సిపాలిటీ 30 వార్డులులకు గాను హైదరాబాద్ రోడ్డులోని బీఈడీ కాలేజీలో కౌంటింగ్ నిర్వహించారు. ఇందుకోసం 30 టేబుల్స్ ఏర్పాటు చేశారు. స్టేషన్ ఘన్‌పూర్ 18 వార్డులకు గాను పల్లగుట్ట క్రాస్ రోడ్డు వద్ద గల తెలంగాణ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాల/కళాశాలలో లెక్కింపు జరిగింది. దీని కోసం 18 టేబుల్స్ సిద్ధం చేశారు. ఎన్నికల సాధారణ అబ్జర్వర్ నరసింహారెడ్డి, జిల్లా ఎన్నికల అధికారి/కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ లు స్వయంగా కౌంటింగ్ కేంద్రాలను పర్యవేక్షించి, ప్రక్రియ పారదర్శకంగా జరిగేలా చూశారు. ఓట్ల లెక్కింపు పూర్తయిన వెంటనే గెలుపొందిన అభ్యర్థులకు అధికారులు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డీసీపీ రాజమహేంద్ర నాయక్ ఆధ్వర్యంలో భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. కౌంటింగ్ పూర్తయిన తర్వాత బ్యాలెట్ బాక్సులను నిబంధనల ప్రకారం స్ట్రాంగ్ రూములలో భద్రపరిచామని కలెక్టర్ వివరించారు. ఎన్నికల విధుల్లో పాల్గొన్న కౌంటింగ్ సూపర్వైజర్లు, అసిస్టెంట్లు, పోలీస్ యంత్రాంగం మరియు సహకరించిన రాజకీయ పార్టీల ప్రతినిధులకు కలెక్టర్ ఈ సందర్భంగా అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేశారు.

# రణ్ వీర్ సింగ్ కు బెదిరింపులు



బాలీవుడ్ ప్రముఖ నటుడు రణ్‌వీర్ సింగ్ కు బిష్ణోయ్ గ్యాంగ్ నుంచి బెదిరింపులు వచ్చాయి. రణ్‌వీర్‌ను, అతడి దగ్గర పనిచేస్తున్న వారినీ చంపేస్తానని బిష్ణోయ్ అనుచరుడి పేరుతో ఓ దుండగుడు హెచ్చరించాడు. ప్రముఖ దర్శకుడు రోహిత్ శెట్టిని కూడా ఇదే తరహాలో బెదిరించాడు. ఈ మేరకు వాట్సాప్‌లో ఓ ఆడియో సందేశం పంపించినట్లు సమాచారం. ఈ బెదిరింపు సందేశంతో బాలీవుడ్ లో కలకలం రేగుతోంది. తనను తాను బిష్ణోయ్ అనుచరుడిగా పేర్కొంటూ హ్యారీ బాక్సర్ అనే వ్యక్తి ఈ బెదిరింపులకు పాల్పడ్డాడు. తన డిమాండ్లను అంగీకరించకపోతే ఆ సెలెబ్రిటీలతోపాటు వారి సిబ్బందినీ హత్య చేస్తామని హెచ్చరించాడు. భవిష్యత్తులో ఏడు తరాలకు గుర్తుండిపోయేలా హత్య జరుగుతుందని వార్నింగ్ ఇచ్చాడు. నువ్వు మా బెదిరింపులను లెక్క చేయకపోగా మిగతా వారికీ ఉచిత సలహాలు ఇస్తున్నావు. పోలీసులకు ఫిర్యాదు చేసేలా వారిని ప్రోత్సహిస్తున్నావు. నువ్వు కూడా ఓ కంప్లెయింట్ చేసినట్టున్నావు .నీ దగ్గర ఎవరెవరు పనిచేస్తున్నారు.. వారు ఎప్పుడు వస్తారు, ఎప్పుడు వెళతారు..? వారి కుటుంబాలు ఎక్కడ ఉంటున్నాయనే వివరాలు మొత్తం మా దగ్గర ఉన్నాయి. నీకు ఇంకా టైమ్ ఉంది. దర్శకుడు రోహిత్ శెట్టికి కూడా ఇది వర్తిస్తుందని అన్నాడు.




# కథాకథనంలో కనిపించని కెమిస్ట్రీ

ఫర్వా లేదనిపించేలా ఫంకీ మూవీ

విష్వక్‌సేన్ వరుస సినిమాలతో అలరిస్తున్నప్పటికీ విజయం దక్కిన సినిమాలు తక్కువే. 'జాతి రత్నాలు'తో విజయాన్ని అందుకున్న దర్శకుడు కేవీ అనుదీప్ కాంబినేషన్‌లో వచ్చిన తాజా చిత్రమే 'ఫంకీ'. ఓ కొత్త దర్శకుడు. మంచి ప్రొడక్షన్స్ అనే నిర్మాణ సంస్థలో అవకాశం అందుకుని రూ.4 కోట్లలో పూర్తి చేస్తానని చెప్పి 'ఫంకీ' అనే సినిమాని మొదలు పెడతాడు. ఆ బ్జడెట్ కాస్త రూ.40 కోట్లకు చేరినా సినిమా పూర్తి కాదు. దాంతో మంచి నిర్మాత (నరేశ్) ఒత్తిడికి గురై ఆస్పత్రిలో చేరాల్సి వస్తుంది. అది తెలుసుకున్న నిర్మాత కుమార్తె చిత్ర (కయాదు లోహర్) సినిమా బాధ్యతల్ని తీసుకుంటుంది. బడ్జెట్ పెరగకుండా దర్శకుడితో మూవీ చేయిస్తానని చెప్పి, రంగంలోకి దిగుతుంది. మరి అనుకున్న బడ్జెట్‌లోనే కోమల్‌తో సినిమాని పూర్తి చేయించిందా?అది పూర్తయ్యేలోపు ఆ ఇద్దరి మధ్య ఏం జరిగిందన్నదే చిత్రకథ. కథ కంటే ఇందులో నవ్వులే కీలకమని నిర్మాత నాగవంశీ ముందే ప్రేక్షకుల్ని సిద్ధం చేశారు. ఆయన చెప్పినట్టే అనుదీప్ మార్క్ పాత్రలు, సంభాషణలు ఈ సినిమాకి కీలకం. అయితే సినిమాకి కథ కూడా అవసరమే అనే విషయాన్ని 'ఫంకీ' అడుగడుగునా గుర్తు చేస్తుంది. సరైన కథంటూ లేకపోతే మిగతా హంగులు ఎన్ని ఉన్నా అవేవీ పెద్దగా ప్రభావం చూపించవని ఈ సినిమా మరోమారు నిరూపిస్తుంది. . 'ఫంకీ'లో కొన్ని సంభాషణలు మినహా మిగతావేవీ సరైన ప్రభావం చూపించవు. కథ కూడా సినిమా రంగంతో ముడిపడింది కావడంతో, సంభాషణలు సినీ పరిశ్రమ వాతావరణం గురించి అవగాహన ఉన్నవాళ్లకు అర్థమవుతాయే తప్ప సామాన్య ప్రేక్షకులకు పెద్దగా కిక్ ఇవ్వవు. అతిథి పాత్రలు ఇందులో చాలానే ఉన్నాయి. అయితే, ఒకట్రెండు మినహా మిగిలివన్నీ కూడా బలవంతంగానే అనిపిస్తాయి తప్ప, పెద్దగా కథకు అవసరం అన్నట్టుగా అనిపించవు. సినిమాల్లో భావోద్వేగాలు ప్రధానం. అలాంటి సినిమాని తెరకెక్కించే దర్శకుడిని భావోద్వేగాలు, బంధుత్వాల గురించి అసలేమీ తెలియనివాడిలా చూపించడం కూడా అంతగా కుదరలేదు. కథానాయిక పాత్ర సినిమాలో కీలకం. చాలా సన్నివేశాల్లో ఆమె కనిపిస్తూ, అందంతో కట్టిపడేస్తుంది. కానీ ఆ పాత్ర మాత్రం కథపై పెద్దగా ప్రభావమే చూపించదు. నరేశ్, సంపత్‌రాజ్... ఇలా మరికొన్ని పాత్రలు మినహా మిగిలిన వారికి పెద్దగా ప్రాధాన్యం లేదు. విష్వక్‌సేన్ తన పాత్రని బాగా అర్థం చేసుకుని అందులో ఒదిగిపోయే ప్రయత్నం చేశారు. భీమ్స్ స్వరపరిచిన పాటలు బాగున్నాయి. చిత్రీకరణ కూడా మెప్పిస్తుంది. విజువల్స్ నాణ్యంగా ఉన్నాయి.




# ఓటీటీలోనూ చిరు దూకుడు




చిరంజీవి హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో వచ్చిన 'మన శంకరవరప్రసాద్ గారు' థియేటర్‌లలో సందడి చేసి రికార్డులు సృష్టించిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఈ సినిమా ఓటీటీలోనూ హవా చూపిస్తోంది. సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ చిత్రం నెల రోజుల తర్వాత ఫిబ్రవరి 11న జీ5 వేదికగా స్ట్రీమింగ్‌కు అందుబాటులోకి వచ్చింది. అక్కడ కూడా ఒక్క రోజులోనే రికార్డును సృష్టించింది. ఏకంగా 24 గంటల్లో 200 మిలియన్ల మినిట్స్‌ను సొంతం చేసుకుంది. డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లో ఇది ఓ కొత్త రికార్డ్ అని సంస్థ జి5 సంస్థ వెల్లడించింది. థియేటర్‌లోనే కాదు.. ఓటీటీలోనూ మరిన్ని రికార్డులు తన ఖాతాలో వేసుకోవడం ఖాయమని అభిమానులు భావిస్తున్నారు. కామెడీ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ సినిమా రూ.375 కోట్లు వసూలు చేసి చిరు కెరీర్‌లోనే అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రాల లిస్ట్‌లో చేరింది. ఈ విజయంపై చిరంజీవి గతంలో మాట్లాడారు. నయనతార హీరోయిన్‌గా కనిపించిన ఈ చిత్రంలో వెంకటేశ్ కీలక పాత్రలో కనిపించి నవ్వులు పూయించారు.

## మనవళ్లకు నామకరణం : శివరామ్, అన్వీరదేవిగా వెల్లడించిన చిరు

మెగాస్టార్ చిరంజీవి ఇంట మరోసారి పండగ వాతావరణం నెలకొన్న విషయం తెలిసిందే. ఇటీవల తనయుడు రామ్ చరణ్ ఉపాసన దంపతులు కవల పిల్లలకు జన్మనివ్వగా.. ఈ పిల్లలకు నామకరణ వేడుకను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుక అనంతరం మెగాస్టార్ చిరంజీవి స్వయంగా తన మనవడు, మనవరాలి పేర్లను సోషల్ మీడియా వేదికగా ప్రకటిస్తూ ఆ పేర్ల వెనుక ఉన్న లోతైన అర్థాన్ని అభిమానులతో పంచుకున్నారు. మెగా కవలలకు శివరామ్ కొణిదెల, అన్వీర దేవి కొణిదెల అనే పేర్లను ఖరారు చేసినట్లు ఆయన వెల్లడించారు. మనువడికి పెట్టిన 'శివ రామ' అనే పేరు రెండు గొప్ప వ్యక్తిత్వాల కలయిక అని చిరంజీవి వివరించారు. తన అసలు పేరు శివ శంకర వరప్రసాద్‌లోని 'శివ' అనే పదం అంతర్గత శక్తికి, ఆధ్యాత్మికతకు ప్రతీక అయితే, రామ్ చరణ్‌లోని 'రామ' అనే పదం ధర్మానికి, కరుణకు చిహ్నమని పేర్కొన్నారు. అలాగే మనవరాలికి పెట్టిన 'అన్వీర దేవి' అనే పేరు దైవిక శక్తికి రూపమని, కనకదుర్గమ్మ తల్లి దీవెనలతో పెట్టిన ఈ పేరు భయం లేని తనాన్ని, అచంచలమైన ధైర్యాన్ని సూచిస్తుందని ఆయన తెలిపారు.

# నేరుగా.. థియేటర్లకే



**మార్చి 6న సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని విడుదల**

నటుడు శివాజీ వరుస చిత్రాలతో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్నారు. ఆయన స్వీయ నిర్మాణంలో శ్రీ శివాజీ ప్రొడక్షన్స్ పతాకంపై రూపొందిన తాజా చిత్రం 'సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని' విడుదల విషయంలో ఆసక్తికర మలుపు చోటుచేసుకుంది. మొదట ఈ సినిమాను నేరుగా ఓటీటీలో విడుదల చేయాలని నిర్ణయించిన చిత్రబృందం, చివరి నిమిషంలో థియేట్రికల్ రిలీజ్ వైపు మళ్లింది. ఈ చిత్రంలో శివాజీకి జోడీగా సీనియర్ నటి లయ నటించారు. ప్రారంభంగా ఈ సినిమానుఈటీవీ విన్ వేదికగా ఫిబ్రవరి 12 నుంచే స్ట్రీమింగ్ చేయనున్నట్లు ప్రకటించారు. అందుకు అనుగుణంగా ప్రమోషన్లు కూడా నిర్వహించారు. అయితే ట్రైలర్‌కు వచ్చిన స్పందన, ప్రేక్షకుల ఆసక్తి దృష్ట్యా చిన్న తెరపై కాకుండా ముందుగా వెండితెరపైకి తీసుకురావాలనే నిర్ణయానికి మేకర్స్ వచ్చారు. దీంతో ఇప్పుడు ఈ చిత్రాన్ని మార్చి 6న థియేటర్లలో విడుదల చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించారు. 'వచ్చే నెల 6న థియేటర్స్‌లో కలుద్దాం'
అంటూ శివాజీ సోషల్ మీడియాలో పోస్టు చేయడం ద్వారా ఈ విషయాన్ని స్పష్టం చేశారు. ప్రేక్షకుల డిమాండ్ మేరకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు చిత్ర యూనిట్ వెల్లడించింది. ఇక ఈ సినిమాకు సుధీర్ శ్రీరామ్ దర్శకత్వం వహించగా, రోహన్, ప్రిన్స్, అలీ, ధనరాజ్, ఇమ్మాన్యుయేల్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. సంగీతాన్ని రంజిన్ రాజ్ అందించారు. నటుడు, నిర్మాత బండ్ల గణెళిష్ ప్రత్యేకంగా 'పాయా పాయా' పాటను రూపొందించడం ఈ చిత్రానికి మరింత హైలైట్‌గా నిలిచింది. మొదట ఓటీటీ రిలీజ్‌గా ప్లాలాన్ చేసిన ఈ సినిమా, ఇప్పుడు థియేట్రికల్ రిలీజ్‌తో బాక్సాఫీస్ వద్ద ఎలాంటి ఫలితాన్ని అందుకుంటుందో చూడాలి. ప్రేక్షకుల్లో ఇప్పటికే మంచి ఆసక్తి నెలకొనడంతో ఈ ట్విస్ట్ సినిమాపై మరింత హైప్ తీసుకొచ్చిందని చెప్పాలి.



# కాంగ్రెస్ చరిత్రలో నిలిచిపోతుంది

- మున్సిపాలిటీలో 70శాతానికి పైగా స్థానాలు గెలుచుకున్నాం
- ప్రతిపక్షాలకు ఓటుతోనే బుద్ది చెప్పారు
- ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**వరంగల్ వాయిస్, స్టేషన్ ఘనపూర్ :** స్టేషన్ ఘనపూర్ నూతన మున్సిపాలిటీ ప్రజలు ప్రతిపక్షాలకు ఓటతో తగిన బుద్ధి చెప్పారని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. స్టేషన్ ఘనపూర్ మున్సిపల్ ఎన్నికల్లో భారీ విజయాన్ని నమోదు చేసిన కాంగ్రెస్ పార్టీ శ్రేణుల సంబరాలు అంబరాన్ని అంటాయి. 18స్థానాలకు 13స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి విజయదుందుంబి మోగించింది. దింతో ఘనపూర్ మున్సిపాలిటీ మొత్తం జై కాంగ్రెస్ నినాదాలతో మారుమోగింది. గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల సంబరాలతో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పండగ వాతావరణం నెలకొంది. విజయం సాధించిన కౌన్సిలర్లకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే కడియం శ్రీహరిమాట్లాడుతూ..స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ ఎన్నికలలో 18వార్డులకు 13వార్డులలో విజయం సాధించి సంపూర్ణ మెజారిటీతో చైర్మన్ స్థానాన్ని కైవసం చేసుకుందని తెలిపారు. స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీలో 70శాతానికి పైగా స్థానాలను కాంగ్రెస్ పార్టీ గెలుచుకుందని, ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికలలో 72శాతం స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుందని తెలిపారు. ఈ గెలుపుతో నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ పార్టీ వెంట, కడియం శ్రీహరి వెంటే ఉన్నారనే విషయం స్పష్టం అయిందని అన్నారు. ప్రతిపక్షాలు ఎన్ని విమర్శలు చేసినా, వ్యక్తిగత ఆరోపణలు చేసిన చేసినా మున్సిపాలిటీ ప్రజలు ఓటుతోనే తగిన బుద్ధి చెప్పారని పేర్కొన్నారు. ఈ గెలుపు మా బాధ్యతను మరింత పెంచిందని తెలిపారు. ఇక నుంచిడి ప్రతిపక్షాల ఆరోపణలు పట్టించుకోనని స్పష్టం చేశారు. నా ఎజెండా నియోజకవర్గ అభివృద్ధి మాత్రమేనని అన్నారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళలా ముందుకు వెళ్ళానున్నట్లు వెల్లడించారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పని చేస్తానని తెలిపారు. అందుకు నియోజకవర్గ ప్రజల భాగస్వామ్యం కావాలని కోరారు. అవినీతి, అక్రమాలు లేని పాలన అందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు, నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




# ప్రశాంతంగా ముగిసిన ఓట్ల లెక్కింపు

☐ కలెక్టర్ టీఎస్.దివాకర

**వరంగల్ వాయిస్, ములుగు :** ములుగు కొత్త మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియను కట్టుదిట్టంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ టీఎస్.దివాకర తెలిపారు. శుక్రవారం ములుగు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రి కళాశాలలో ములుగు కొత్త మున్సిపాలిటీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను ఆయన పరిశీలించారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో స్ట్రాంగ్ రూమును తెరచి బ్యాలెట్ బాక్సులను నిర్దేశిత కౌంటింగ్ హాల్స్ లకు తరలించారు. కౌంటింగ్ సూపర్వైజర్లు, అసిస్టెంట్లు తమకు కేటాయించిన వార్డుల వారీగా ఆయా వార్డులకు పోటీ చేయు అభ్యర్థుల, ఏజెంట్ల సమక్షంలో మొదట పోస్టల్ బ్యాలెట్స్ లెక్కించారు. అనంతరం సాధారణ బ్యాలెట్ పేపర్స్ కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభించారు. కలెక్టర్, తోపాటు ఎన్నికల జనరల్ పరిశీలకులు గంగాధర్, అదనపు కలెక్టర్ లు మహేందర్ జి, సంపత్ రావు హాల్ ను పలుమార్లు తిరుగుతూ కౌంటింగ్ ను పరిశీలించారు. ప్రతి వార్డులో పోలింగ్ స్టేషన్ల వారీగా వచ్చిన బ్యాలెట్ పేపర్లను మొదట 25 చొప్పున కట్టలు కట్టి ఉంచారు. అనంతరం ఆయా అభ్యర్థుల వారీగా ఓట్ల లెక్కింపు చేపట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కౌంటింగ్ ప్రక్రియను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బందీగా నిర్వహించినట్లు పేర్కొన్నారు. కౌంటింగ్ కేంద్రం వద్ద అన్ని ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. గెలుపొందిన అభ్యర్థులకు సంబంధిత రిటర్నింగ్ అధికారులు ధ్రువీకరణ పత్రాలు అందజేశారని కలెక్టర్ దివాకర తెలిపారు.

# బీఆర్ఎస్ నిరసన

☐ పోలీసులతో వాగ్వాదం

**వరంగల్ వాయిస్, వర్ధన్నపేట :** వరంగల్ జిల్లా వర్ధన్నపేట మున్సిపాలిటీ ఎన్నికల్లో 12వ వార్డు బీఆర్ఎస్ అభ్యర్థి గెలిచినప్పటికీ కాంగ్రెస్ అభ్యర్థి గెలిచినట్లు ప్రకటించడం అన్యాయమని ఆరోపిస్తూ మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్, వర్ధన్నపేట మున్సిపల్ ఎన్నికల ఇంచార్జి నాగుర్ల వెంకన్న ఆధ్వర్యంలో ఆందోళనకు దిగారు. వెంటనే రీకౌంటింగ్ నిర్వహించి అసలు విజేతను ప్రకటించాలని డిమాండ్ చేశారు. రీకౌంటింగ్ కు తిరస్కరించిన సంబంధిత ఆర్వోపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ వరంగల్-ఖమ్మం జాతీయ రహదారిపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. అక్రమాలు జరుగుతున్న వర్ధన్నపేట కౌంటింగ్ కేంద్రానికి జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి రావాలంటూ డిమాండ్ చేశారు. దీంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి వారిని సముదాయించే ప్రయత్నం చేసినా బీఆర్ఎస్ నేతలు వెనక్కి తగ్గక పోవడంతో పోలీసులు వారిని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ తరలించారు.





# శ్రీ కాశీవిశ్వేశ్వరాలయంలో చండి హవనం

**వరంగల్ వాయిస్, కాశీబుగ్గ :** మహాశివరాత్రి మహోత్సవాల సందర్భంగా మూల నక్షత్రాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఉదయం 9.30 గంటలకు ఆలయ ప్రాంగణంలో గణపతి సహిత రుద్ర చండి హవనం, పూర్ణ ఆహుతి ఆశీర్వచనం తీర్థ ప్రసాద వితరణను అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. వేదపండితుల వేద ఘోషతో ఆలయం మారుమోగింది. ఈ పూజా కార్యక్రమంలో ఆడెపు మల్లికార్జున్, మాజీ కార్పొరేటర్ బయ్యస్వామి, ఓరుగంటి కొమురయ్య, బండారి భాస్కర్, బొమ్మగాని క్రిష్ణమూర్తి, రవికుమార్, కూరపాటి రోజ, మంచాల సృజన, సుల్తాన్ సమ్మక్క, మాధవి, శ్రీ రాముల పెద్దన్న దంపతులు పాల్గొన్నారు. స్థానిక 20వ డివిజన్ కార్పొరేటర్ గుండేటి నరేంద్ర కుమార్, మాజీ కౌన్సిలర్ దూపం సంపత్, డాక్టర్ గోనె జగదీశ్వర్, సముద్రాల పరమేశ్వర్, తోట బాలరాజు పర్యవేక్షణలో ఈ పూజా కార్యక్రమాలను నిర్వహించినట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి వెంకట్రావ్, పూర్వఆలయ అభివృద్ధి కమిటీ తెలిపింది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE. EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com